# నేత్రపర్వంగా వసంత పంచమి, విశేష పూజా కార్యక్రమాలు



**నెల్లూరు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య** దత్తక్షేత్రయాత్ర-2025 లో భాగంగా దత్త పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక సుజాతమ్మ కాలనీలోని అవధూత దత్తపీఠం నెల్లూరుశాఖ, ఎస్‌జీఎస్‌కేజీబీఎస్ మందరింలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం వసంత పంచమి వేడుకలు, విశేష పూజలను నేత పర్వంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ గణపతిసచ్చిదానంత స్వామీజీ సోమవారం ఉదయం గోపూజా కార్యక్రమాలతోపాటూ సరస్వతి పూజ గావించారు. చిన్నారులకు అక్షరాబ్యాసం చేయించి పెన్నులు, పుస్తకాలు, వితరణచేశారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీ నాగేశ్వరస్వామికి రుద్రాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు గావించారు. దత్తపీఠం దక్షిణాదిపతి శ్రీ దత్తవిజయానంద తీర్ధస్వామీజీ అనుగ్రహ బూషనంతోపాటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ,కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజల జీవన విధానం భగవద్గీతో మిలితమై ఉందని, ప్రతిఒక్కరూ భగవద్గీతను చదవాలని, చదివించాలన్నారు. విద్యార్థులు భగవద్గీతను చదవి వారి వారి తల్లిదండ్రులు చదివేలా చేయ్యాలన్నారు. అలాగే నేడు జరుగనున్న రధసప్తమి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయ్యాలని కోరారు. అనంతరం భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్, సభ్యులు మస్తాన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర ప్రసన్న, డి.ఫణిరత్నం, రేబాల పట్టాబిరామిరెడ్డి, ప్రమీలమ్మ, ర్నతం, తదితరులు పాల్గొన్నారు.

## స్టైవ్ పథకం ఎలాంటి సదుపాయాలు కల్పిస్తున్నారు?
### - లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం స్కిల్స్ స్ట్రెంథనింగ్ ఫర్ వ్యాల్యూ ఎన్హాన్మెంట్ ప్రాజెక్టు కింద అందుతున్న సదుపాయాలు ఏంటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో సోమవారం ఆరా తీశారు. ఎస్‌టిఆర్‌ఐవిఈ ప్రాజెక్టు కింద నెల్లూరులో రెండు ప్రభుత్వ ఐఐటిలు, తడలో ఒక ప్రభుత్వ ఐఐటిలో నైపుణ్యాలను బలోపేతం చేయడం, లెర్నింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు, వసతుల కల్పనను అందించడానికి ఎంపిక చేశారన్నది వాస్తవమేనా అని ప్రశ్నించారు. వీటికి కేటాయించిన, మంజూరు చేసిన, విడుదల చేసిన, ఖర్చు చేసిన నిధుల వివరాలు ఆరా తీశారు. అలాగే ఇతర ఐటీఐలను ఈ ప్రాజెక్టు కిందను తీసుకువచ్చేందుకు కేంద్రం కృషి చేస్తోందా అని అడిగారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఎస్‌టిఆర్‌ఐవిఈ ప్రాజెక్టు కింద దేశవ్యాప్తంగా మొత్తం 500 ఐటిఐలు (వీటిలో 467 ప్రభుత్వ, 33 ప్రైవేట్ ఐటిఐలు ఉన్నాయి) ఎంపిక చేయబడ్డాయన్నారు. ఈ ఐటీఐలను ప్రపంచ బ్యాంకు సహాయంతో భారత ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. ఐటిఐల శిక్షణా మౌలిక సదుపాయాలను అప్గ్రేడ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు/ యుటిలకు నిధులు అందించబడ్డాయని వివరించారు. ఎస్‌టిఆర్‌ఐవిఈని ప్రాజెక్ట్ కింద లెర్నింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయడానికి, అప్గ్రేడ్ చేయడానికి, మెరుగుపరచడానికి నెల్లూరులోని రెండు ప్రభుత్వ ఐటిఐలు, తడలోని ఒక ప్రభుత్వ ఐటిఐ గుర్తించబడ్డాయని పేర్కొన్నారు. నెల్లూరులోకి ఐటీఐలకు ఒక్కోదానికి రూ.1.43 కోట్ల నిధులు కేటాయించగా, తడ ఐటీఐకి రూ.1.23 కోట్లు అందించినట్లు వివరించారు. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, మోటార్ మెకానిక్ వెహికల్ (ఎంఎంవి), ఎలక్ట్రానిక్ మెకానిక్, ఆర్అండ్ఏసి వెల్డర్ వంటి వివిధ ట్రేడ్లలో తాజా ఉపకరణాలు, పరికరాలు, యంత్రాల సేకరణ కోసం రాష్ట్రాలు ఈ నిధులను ఉపయోగించాయని వివరించారు. ఇక ఎస్‌టిఆర్‌ఐవిఈని ప్రాజెక్ట్‌ను 31 మే, 2024 నుంచి అమలు చేయడం లేదని వివరించారు.

## తహసీన్‌ని అభినందించిన మంత్రులు



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త- వైద్యం** నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్‌ని సోమవారం చింతరెడ్డి పాలెం లోని మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శఖ మంత్రి పొంగూరు నారాయణ నివాసంలో మంత్రులు నారాయణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కావలి శాసనసైభ్యులు కావ్య కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌లు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రులు తహసీన్‌ను ఎన్నుకున్న కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువత ఆర్థిక ఉన్నతికి చేపట్టాల్సిన చర్యలను అమలు పరచండి
### - కమిషనర్ సూర్యతేజ




**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో నివసిస్తున్న యువతకు ఆర్థికపరమైన ఉన్నతిని చేకూర్చేలా తీసుకోవాల్సిన చర్యలపై విశ్లేషించి, ఉన్నత స్థాయి అవకాశాలను అమలుపరిచేలా పరిశీలించాలని కమిషనర్ సూర్యతేజ అధికారులకు సూచించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ) ల సంయుక్త ఆధ్వర్యంలో సి క్లాప్ ( సిటీ లైవ్లీ హుడ్ యాక్షన్ ప్లాన్ ) సమీక్షా సమావేశాన్ని సోమవారం కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువతలో నైపుణ్య అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు వివిధ రంగాలలో వారికి అందించవలసిన శిక్షణ తదితర అంశాలపై యాక్షన్ ప్లాన్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు చర్చించారు. యాక్షన్ ప్లాన్ కమిటీ నిర్దేశించిన వివిధ అంశాలను అమలుపరిచే అవకాశాలను పరిశీలించి, వీలున్నంత త్వరగా ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు పరచాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ షాబుద్దీన్ , మెప్మా పీ.డీ. రాధమ్మ,టాస్క్ ఫోర్ కమిటీ సభ్యులు ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డిప్యూటీసిటీ ప్లానర్ పద్మజ, బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ శామ్యూల్, లేబర్ డిపార్ట్మెంట్ అనిల్ కుమార్, మెప్మా పీడీ మాధవి, ఎన్.జి.ఓ మదన్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ సార్ నాకు న్యాయం చేయండి
### మృతి చెందిన బిడ్డతో కలెక్టరేట్లో ఓ మహిళ



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త – కలెక్టరేట్** నెల్లూరు పరిసర ప్రాంతంలోని వరలక్ష్మి అనే మహిళ తన నాలుగు సంవత్సరాల మృతి చెందిన బిడ్డని తీసుకొని కలెక్టర్ కార్యాలయంలోని సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మృతిచెందిన బిడ్డని తీసుకొని కలెక్టర్ వద్దకు నాకు న్యాయం జరిపించండి కలెక్టర్ అని తమ ఆవేదన వ్యక్తం చేసింది. శ్రీకాంత్, వరలక్ష్మి నాలుగు సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో పెళ్లి అయిందని తమకు రెండున్నర సంవత్సరాల బిడ్డ జన్మించగా పుట్టక రీత్యా బ్రెయిన్ ట్యూమర్, వ్యాధితో ఇబ్బంది పడుతున్న బిడ్డ ఫోర్త్ ఫేస్ క్యాన్సర్ అవడంతో తన భర్త శ్రీకాంత్ తనను తన బిడ్డను వదిలి 9 నెలల క్రితం వెళ్లిపోయాడని తాను మూడు నెలల నుండి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో ఉంటున్నానని నేడు తమ బిడ్డ చనిపోవడంతో తమ అత్తమామలు ఇంటికి ఇంటికి వెళ్ళగా ఇంట్లోకి రానివ్వకుండా మృతి చెందిన బిడ్డతో సహా గెంటి వేశారని బాధితురాలు తమకు న్యాయం జరిపి భర్త శ్రీకాంత్ పై చర్యలు చేపట్టి న్యాయం చేయాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.





# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 1694 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 66.433 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2750, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.020మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించండి



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త – కలెక్టరేట్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పిడి గంగా భవాని, ఎపియంఐపి పిడి శ్రీనివాసులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పదే పదే రీఓపెన్ అవుతున్న వాటిని ప్రత్యేకంగా పరిశీలించడం జరుగుతుందని, సరైన పరిష్కారం చూపకుండా మూసివేసిన అధికారులపై చర్యలు ఉంటాయన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు మొత్తం 294 అర్జీలు** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 294 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 128, మున్సిపల్‌శాఖకు సంబంధించి 18, పోలీసు శాఖలకు సంబంధించి 11, సర్వేకు 41, పంచాయతీ రాజ్ శాఖకు 25, మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్‌గా తహసీన్

**అధికారికంగా ప్రకటించిన ప్రిసైడింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె కార్తీక్**
**ఓటింగ్ ద్వారా ఎన్నుకున్న కార్పొరేటర్లు**
**తహసీన్ కు ఎమ్మెల్యే కోటంరెడ్డితో పాటు. 41 మంది కార్పొరేటర్ల మద్దతు**
**వైసీపీ అభ్యర్థి కరీముల్లాకు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు 12మంది కార్పొరేటర్ల మద్దతు**
**నెల్లూరు నగర అభివృద్ధి కోసం పనిచేస్తాను : డిప్యూటీ మేయర్ తహసీన్**
**వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 54 డివిజన్లలో మేమే గెలుస్తాం : ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.**
**డిప్యూటీ మేయర్ తహసీన్‌కు మంత్రులు నారాయణ, ఆనం అభినంద**



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా 48వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ తహసీన్ ఎంపికయ్యారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధ్యక్షత వహించి కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ కరీముల్లాను కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసయాదవ్, వేలూరు ఉమా మహేష్ ప్రతిపాదించారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా 48వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ తహసీన్‌ను కార్పొరేటర్లు కరణం మంజుల, కర్రం ప్రతాప్‌రెడ్డి ప్రతిపాదించారు. ఇద్దరు అభ్యర్థులకు మద్దతుదారులు చేతులు ఎత్తి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. కరీముల్లాకు 12 ఓట్లు రాగా తహసీన్ కు 41 ఓట్లు వచ్చాయి. దీంతో డిప్యూటీ మేయర్ గా తహసీన్ ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి కె. కార్తీక్ ప్రకటించారు. ఎన్నిక ప్రక్రియలో రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**నెల్లూరు నగర అభివృద్ధి కోసం పనిచేస్తాను డిప్యూటీ మేయర్ తహసీన్** ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్ మాట్లాడు తూ తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించిన మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని ఆమె చెప్పారు.

**-వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 54 డివిజన్లలో మేమే గెలుస్తాం : ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో నెల్లూరులోని 54 డివిజన్లలో మా అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌బాబుకు గిఫ్ట్‌గా అందిస్తామని చెప్పారు. డిప్యూటీ మేయర్‌గా తహసీన్‌ను ఎన్నుకునేందుకు సహకరించిన మంత్రి నారాయణ, కూటమి నేతలు, కార్పొరేటర్లు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**డిప్యూటీ మేయర్ తహసీన్‌కు మంత్రులు నారాయణ, ఆనం అభినందన** నెల్లూరు నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్‌ను మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి అభినందించారు. డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన అనంతరం మంత్రి నారాయణ నివాసంలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిని తహసీన్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు తహసీన్‌ను ప్రత్యేకంగా అభినందించి నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిప్యూటీ మేయర్ తహసీన్ ను అభినందించారు.

# ఎన్నికైన డిప్యూటి చైర్‌పర్సన్లు వైసిపి వారే

## వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి



**బుచ్చి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా జరిగిన డిప్యూటి చైరపర్సన్ల ఎన్నికలలో టిడిపి నాయకులకు అభ్యర్థుల కరువై వైసిపి నాయకుల్ని పెట్టుకునే దౌర్భాగ్య స్థితికి ఆపార్టీ దిగజారిపోయిందని అందుకు నిదర్శనం బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో జరిగిన వైస్ చైర్మన్ల ఎన్నికేనని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. యరటపల్లి శివకుమార్‌రెడ్డి మాతో బోంజేసి మాతో ఉంటానని చెప్పి ప్లేటో ఫిరాయించారని అన్నారు. వెన్నుపోటు పొడిచన నాయకులు వాళ్ళ రాజకీయ భవిష్యత్తుకి వారే సీల్ వేసుకున్నారని విమర్శించారు. 91 వ రాజ్యాంగ సవరణ జరిగిన తరువాత అనేక మార్పులు వచ్చాయి. మనం ముఖ్యమంత్రితో సహా 26 మంది మంత్రులు ఉండాలని అన్నారు. ఏనాయకుడైనా పార్టీ మారాలనుకుంటే పార్టీకి కాదు రాజీనామా చేయాల్సిందే.ఆయన పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని కేరళా హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైసిపి పార్టీ నుండి గెలిచి టిడిపిలోకి వెళ్లిన ఏ కౌన్సిలర్‌ను వదిలే ప్రసక్తిలేదని, ఎన్నికల కమీషన్‌ను కలుస్తామని, కోర్టుకు కూడా వెళతామని ఆయన స్పష్టం చేశారు.వైసిపి పార్టీ తరపున సిన్సియర్‌గా నిలబడ్డ వారికి వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత వారికి సముచిత స్థానం ఉంటుందని అన్నారు.అనంతరం వైసిపి అధికారప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం పార్టీ మారిని కౌన్సిలర్లకు నేను ఏమి అన్యాయం చేశానని ప్రశ్నించారు. బుచ్చి నగరపాలక పంచాయితీగా వైసిపి హాయంలో జరిగింది. 18 మంది కౌన్సిలర్లు ఫ్యాను గుర్తు మీద గెలిచిన విషయం గుర్తు చేసుకోవాలని అన్నారు.కొంతమంది నగదు కోసం,కొంతమంది వ్యాపారాలకోసం, మరికొంతమంది పదవుల కోసం పార్టీ వీడి వెళ్ళి పోయారు. కాని 6 మంది కౌన్సిలర్లు నిజాయితీగా మా పార్టీలోనే ఉండి పోయారు. వారి విషయం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి తపకుండా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. పార్టీని వీడిపోయిన నాయకులకు ఇక్కడ ఉన్న గౌరవం లబిస్తుందా అని ఆయన ప్రశ్నించారు.అనంతరం డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతి మాట్లాడుతు యరటపల్లి శివకుమార్‌రెడ్డి వైసిపి భిఫాంలో సంతకం చేసి వున్నాడని దానిని ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని వెళతామని అన్నారు. పార్టీకి వెన్నుపోటు పొడిచి పోవడం సిగ్గు చేటు అని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపినాయకులు దొడ్డం రెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, కౌన్సిలర్లు షేక్.షాహుల్,షేక్.షకిలాబేగం, బిట్రగుంట ప్రమీలమ్మ, కందుకూరు యానాదిరెడ్డి, మోర్ల జయంతి, కంతా అనంతమ్మ, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, నాయకులు వినోద్, రేబాల నాయకులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఈకార్యక్రమంలో పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

# మాలకొండ ఉద్యోగులు తొలగింపు

## లబోదిబోమంటున్న బాధితులు ఆదుకోవాల్సిందిగా ఎమ్మెల్యేకి విజ్ఞప్తి









**వలేటివారిపాలెం ఫిబ్రవరి, 3 ప్రభాతవార్త** మాలకొండలో శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో గత కొంతకాలంగా పనిచేస్తున్న త్రాసుల శ్రీనివాసాచారి, ప్రగడ మల్లికార్జున, ఆవుల మల్లికార్జున, మారుపాకల మల్లికార్జున, కల్లగుంట రాజేష్ అను నాల్గవ తరగతి ఔట్‌సోర్సింగు ఉద్యోగులను గత జనవరి నుంచి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా డిప్యూటీ కమీషనర్ కె.వి.సాగర్‌బాబు తొలగించారు.దీంతో వారు తమ నోటికాడ ఉద్యోగం పోయిందని లబోదిబోమంటున్నారు. తామంతా బీసీకి చెందిన నిరుపేదలమని, తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి విజ్ఞప్తిచేస్తున్నారు.తాము ఏ తప్పుచేయలేదని, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. వీరిలో కొంతమంది వీరి తాత ముత్తాతల కాలం నుంచి ఆలయపరిధిలో సేవలు అందిస్తున్నారు.గత 15ఏళ్ల కిందట నామమాత్రపు వేతనంతో ఆనాటి అధికారుల ఆదేశాలుతో ఉద్యోగులుగా చేరారు.భక్తులకు దర్శనం కల్పించడంలో అధికారుల ఆదేశాలమేరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించారు.రాత్రిళ్లు అడవిలోని ఆలయాన్ని ఆలయ హుండీలను భద్రపరచే స్ట్రాంగ్ రూముతోపాటు ఆలయాస్తులను క్రూరమృగాలకు సైతం భయపడకుండా కాపలకాశారు.వీరి పనితీరుపై సంతృప్తి చెందిన అధికారులు జీతాలను పెంచాలని భావించారు. 2018-19లో ఔట్‌సోర్సింగు పద్దతిలోకి తెచ్చారు.నెలకు రూ.15వేలు జీతం నిర్ణయించారు. వీరి ఉద్యోగ భద్రత, భవిష్యత్ దృష్ట్యా ఎంప్లాయీస్ ప్రావిడెండ్ ఫండ్ కార్యాలయ పరిధిలో చేర్చారు.ఉద్యోగుల జీతాల నుంచి 12శాతం, యాజమాన్యం నుంచి మరో 12శాతం కలిపి ఎంప్లాయీస్‌ప్రావిడెంట్‌పండ్‌ఖాతాకుక్రమం తప్పకుండా జమ చేస్తున్నారు.వీరిపై ఇప్ప టివరకు ఎటువంటి క్రమశిక్షణా చర్యలు లేవు. అయితే ఆలయపరిదిలోనికొందరుఅందించిన తప్పుడు సమాచారంతో అధికారులు తీసుకున్న చర్యలు వలన తాము రోడ్డున పడ్డామని బాధితులు ఆరోపిస్తున్నారు.

**ఎమ్మెల్యే న్యాయం చేస్తారు : బాధితులు** వెనుకబడిన వర్గానికి చెందిన కంసలి, యాదవ, రజక, కుమ్మరి కులాలకు చెందినని నిరు పేదలమైన తమను పెద్ద మనస్సుతో తమ ఉద్యోగాల్లో కొనసాగించాలని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కందుకూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు.శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరి యోగక్షేమాలు కాపాడుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తమకు న్యాయం చేస్తారన్న ఆశాభావం బాధితులు వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యేనే ఆదుకోవాలి : ఆచారి** చిత్తశుద్ధి, అంకితభావంతో నిబద్ధతతో ఒకరిచేత మాట అనిపించుకోకుండా ఆలయాభివృద్ధికి కృషిచేస్తూ భక్తులకు ఏళ్ల తరబడి సేవలు అందించానని సీనియర్ అటెండర్ త్రాసుల శ్రీనివాసాచారి అన్నారు. ఇపుడేమో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు.నిజానిజాలు విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఆలయంలో పనిచేసే కొందరు అధికారులను తప్పుదోవ పట్టించడం వలన ఇలా జరిగిందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ఎందుకు తొలగించారో తెలియదు : మారుపాకుల** మా తాత ముత్తాతల సైతం మాలకొండలో భక్తులకు వంటపని పనిచేస్తూ కాలంచెందారని చెప్పారు. గత 15ఏళ్లుగా అటెండర్/కాపలదారుగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని మారుపాకుల మల్లికార్జున రావు అన్నారు. జనవరి-2025 నుంచి తనను ఉద్యోగం నుంచి తొలగించినట్లు చెప్పారన్నారు.తాను ఏ తప్పు చేయలేదని,ఎందుకు తొలగించారో తెలియడం లేదన్నారు. తనను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని అధికారులతోపాటు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు విజ్ఞప్తిచేసినట్లు చెప్పారు.

**క్రూరమృగాలతో పోరాడాం-మల్లికార్జన :** గత 15ఏళ్లుగా ఆలయాభివృద్ధేయంగా పనిచేశాం. స్వామివారిఆభరణాలతోపాటు ఆలయ హుండీలను భద్రపరచే స్ట్రాంగ్ రూముతోపాటు ఆలయాస్తులను నరసంచారంలేని ప్రాంతమైన అడవిలో రాత్రిళ్లు క్రూర మృగాలను సైతం లెక్కచేయకుండా నామమాత్రం జీతంతో కాపలాకాశామని ప్రగడ మల్లికార్జునరావు,ఆవుల మల్లికార్జునరావులు తెలిపారు. విధినిర్వహణలో ఏ తప్పు లోపం లేని మమ్ములను ఈ రోజు ఎందుకు తొలగించారో అర్ధం కావడం లేదన్నారు.

**తెదేపా హయాంలో చేరా::రాజేష్** 2017-18లో అప్పటి ఆలయట్రస్టు బోర్డు చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు చెరువుపల్లి మాల్యాద్రి సూచనల మేరకు ఆనాటి కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాలతో డ్రైవరుగా విదుల్లో చేరినట్లు కల్లగుంట రాజేష్ తెలిపారు.డ్రైవరుతోపాటు నాకు అప్పగించిన అన్నిరకాల పనులను సార్‌ల సంతృప్తి మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఇపుడేమో తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నిరుపేదనైన వికటజీవులుగల నా కుటుంబం వీధిన పడిందన్నారు.శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరి యోగక్షేమాలు కాపాడుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తమకు న్యాయం చేస్తారన్న ఆశాభావం రాజేష్ వ్యక్తం చేశారు.

**అడ్డగోలుగా తొలగింపు::సీపీఎం** మాలకొండ ఉద్యోగులను తొలగించడం చట్టవిరుద్ధమని. అన్యాయమని సీపీఎం/సీఐటీయూ నాయకులు జీవీబీ కుమార్ అన్నారు.ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలేవైనా తమ సంస్థలో దీర్ఘకాలంగా పనిచేసు ్తన్న ఏ రకమైనా సిబ్బందినైనా తొలగించాలంటే సదరు సిబ్బంది చేసిన తప్పులపై వివరణ కోరుతూ కనీసం 15రోజులు కాలపరిమితితో మూడు నోటీసులు ఇవ్వాలి.ఇచ్చినట్లు అక్నాలెడ్జిమెంటు పొందాలి. వాటికి సమాదానం రాకపోతే తొలగింపు ప్రాసెస్ జరపాలి.అలాకాకుండా మాలకొండలో అర్ధంతరంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం చట్టవిరుద్ధమని ఇందుకు సంబందిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని కుమార్ అన్నారు.

## వసంత పంచమి సందర్బంగా ప్రత్యేక పూజలు



**నెల్లూరు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య :** వసంత పంచ మిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని స్దానిక మూలాపేట శివాలయం ప్రాంణంలోని సరస్వతి దేవీ ఆలయంలో విశేషపూజలు గావించి, సామూహిక అక్షరా బ్యాసం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను గావిం చారు. ఈ సందర్బంగా బిజేపీ నాయకలు ముక్కురా దాకృష్ణగౌడ్ మాట్లాడుతు అమ్మవారి దయతో నగర ప్రజలు, విద్యార్దులు అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరకాల వేణుగోపాల్, వై.బాలకృష్ణ, పి.రఘురాం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కో హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు



**కలువాయి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వసంత పంచమి పర్వదినం పురస్కరించుకొని కలువాయిలోని డాన్ బోస్కో హైస్కూల్ నందు సోమవారం వసంత పంచ మి వేడుకలను సరస్వతీ పూజా కార్యక్రమాలను నిర్వ హించారు.ఈ సందర్బంగా సరస్వతీ అమ్మవారి చిత్ర పటానికి విద్యార్దులు పూజలు నిర్వహించారు. మాఘ మాసం వసంత పంచమి సందర్బంగా సరస్వతీ దేవికి ప్రతి కరమైన మాసం అని ఈ సందర్బంగా విద్యా ర్దులకు విద్యాను అభ్యసించాలని ఈకార్యక్రమాలు నర్వహించడం జరిగిందని పాఠశాల సిబ్బంది, ఉపాధ్యా యని, ఉపాధ్యాయులు తెలిపారు.ఈకార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

## అధికారుల చొరువతోటే దగదర్తి మండల అభివృద్ధి సాధ్యం: మాలేపాటి



**దగదర్తి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** అధికారుల చొరువతోనే దగదర్తి మండల అభివృద్ధి సాధ్యమ వుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రమైన మండల రెవెన్యూ కార్యాల యం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో సోమవారం గ్రీవెన్స్‌డే కార్యక్రమం జరిగింది. గ్రీవెన్స్‌డేలో అత్యధిక సంఖ్యలో అర్జీదారులు హాజరయ్యారు. వారి సమస్యలను తహశీల్దార్ కృష్ణ, ఎండీఓ వెంకటేశ్వర్లుల దృష్టికి తెచ్చేందుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు దగదర్తి మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో జరిగేటువంటి టెలికాన్ఫరెన్స్‌కు హాజరై అధికారులతో మాట్లాడారు. రెవెన్యూ పరమైన సమస్యలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్ కాపీలు వంటి వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పనులు చేపట్టి దగదర్తి మండల అభివృద్ధికి దోహదపడాలని అధికారులను కోరారు. ఈ సందర్బంగా సుబ్బానాయుడు వెంట అత్యధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, దగదర్తి మండలంలోని ఆయా గ్రామాల అర్జీదారులు ఉన్నారు. అనంతరం వచ్చిన అర్జీదారులకు వారి సొంత ఖర్చులతో భోజన వసతి కల్పించారు.

## చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు పొందిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ

**ఉదయగిరి,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ సోమవారం చిన్న జీయర్ స్వామిని కలిసి ఆశీస్సులు పొందారు. దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమానికి విచ్చేసిన చిన్న జీయర్ స్వామిని ఆయన కలిశారు. ఉదయగిరి ప్రాంత విశిష్టత గురించి ఆధ్యాత్మిక ప్రదేశాల గురించి చెంచల బాబు యాదవ్ స్వామివారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిలేలా ప్రార్ధించాలని ఆయన స్వామివారిని కోరారు. ఈయన వెంట ఉదయగిరి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చింతనబోయిన బయన్న ఉన్నారు.

## దొంగతనం కేసు నమోదు



**ఉలవపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉలవపాడులోని వడ్డెరపాలెంలో సోమవారం తెల్లవారుజామున ఒక ఇంటిలో దొంగలు చొరబడి 8 సవర్ల బంగారం దోచుకెళ్లారు. ఎస్సై అంకమ్మ చెప్పిన వివరాల ప్రకారం.. పాకల అరుణ ఇంటి గ్రిల్స్‌కి తాళా లు వేసి నిద్రిస్తుండగా గుర్తు తెలియని దుండగలు చాక చక్యంగా ఇంట్లోకి చొరబడి బీరువా పక్కనే ఉన్న తాళాలతో బీరువాను తెరిచి 8 సవర్లు బంగారం అభర ణాలను దొంగిలించుకుపోయారు. వాటి విలువ రూ.1,60,000 ఉందని బాధితులు తెలిపారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. బాధితురాలు అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే భాగస్వామిగా కూటమి తరపున నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి ఢిల్లీలోని షహ దరా ప్రాంతంలోని డీటీయూ కాలేజీ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో తెలుగు ప్రజలు భారీ స్థాయిలో నివాసం ఉండటం విశేషం. అందుకే ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఎంపీలతో కలిసి ఈ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులతో ముచ్చటించి బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన ప్రాధాన్యాన్ని వివరించారు. ఇతర ఎంపీలతో కలిసి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి.. ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



**కోవూరు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** చిన్నారులకు విద్యనందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఆమె ఆకస్మి కంగా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను తప్పని సరిగా అందించాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల 10వ తేదిలోగా చిన్నారుల యొక్కబరు వు, ఎత్తు తూచి సంబంధిత యాప్‌లో నమోదుచేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించి రికార్డు నిర్వ హణ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## అన్నీ వర్గాలవారికి ఊరటకల్గించే సాహసోపేతమైన బడ్జెట్ బిజెపి నేతలు



**కావలి, ఫిబ్రవరి03 ప్రభాతవార్త :** అన్నీవ ర్గాలవారికి ఊరటకల్గించే సాహసోపేతమైన బడ్జెట్‌ను ఆర్ధికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టి అందరి ప్రశంశలు అందుకున్నారని బిజెపినేతలు తెలిపారు. కావలి నమస్కార్ సమావేశమందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర సహకోశాధికారి, కందుకూరి గ్రూప్‌ఆఫ్‌ఛైర్మన్ కందుకూరి వెంకటసత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, జియస్‌టి సభ్యులు, ప్రముఖ వస్త్రవ్యాపారి అమరా వెంకటసుబ్బారావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పూనూరు మాధవిరెడ్డి, టెలికాం అడ్వైజరి కమిటి సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి పట్టణ అధ్యక్షులు కిరణ్‌లు పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో ఆర్ధికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతో బాగుందన్నారు. అన్నీరంగాలకు ఉపయోగపడేలా ఈ బడ్జెట్‌ను రూపకల్పనచేసి ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్ చాలా ఆశాజనకంగా ఉందన్నారు. 12లక్షల వరకు ఇన్‌కమ్‌ట్యాక్స్‌ను మినహాయింపు ఇచ్చారన్నారు. ఇది అందరికి చాలా ఉపయోగకరమన్నారు. వికసిత భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోడి పాలన సాగిస్తున్నారన్నారు. పేదరికంలేని సమాజం, అందరికీ నాణ్యమైన విద్య, సమగ్ర వైద్యసేవలు, ఉపాధి ఆధారిత అభివృద్ధి, తదితర అభివృద్ధిని చేయాలన్న బాటలో మోడి పయనిస్తున్నారన్నారు. మహిళలకు పెద్దపీట వేశారన్నారు. కావలి ప్రాంతంలో 95కోట్లతో హెచ్‌పిసిఎల్ రిఫైనరీ పరిశ్రమ రాబోతుందన్నారు. దీనివల్ల ఎంతోమందికి ఉపాధిఅవకాశం కలుగుతుందన్నారు. నిరుద్యోగసమస్య తీరుతుందన్నారు. నరేంద్రమోడి పాలనపట్ల ప్రజలందరూ ప్రశంసిస్తున్నారన్నారు. వ్యవసాయరంగంతోపాటు టెక్స్‌టైల్‌రంగం అభివృద్ధిచేయాలని అమరా సుబ్బారావు కోరారు. బిజెపి అగ్రనేత కందుకూరి వెంకటసత్యనారాయణ కావలి ప్రాంతంలో వస్త్రపరిశ్రమపెట్టి ఎంతోమందికి ఉపాధిఅవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కావలిలో ఎక్కువరైళ్ల నిలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో బిజెపి కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, వింతారంగారెడ్డి, బిజెపి నేతలు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి అందరూ తరలి రండి



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త కలెక్టరేట్ :** మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్లో లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమనికి ఈ నెల ఏడో తేదీన హైదరాబాదులో నిర్వహిస్తున్నట్టు ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా మాదిగ నేతలు కార్యకర్తలు రావాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ పిలుపునిచ్చారు. నెల్లూరు అంబేద్కర్ భవన్లో మీడియా సమావేశం నిర్వహించారు. గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం తమ ఎన్నో పోరాటాలు చేసామని ఎంతోమంది మాదిగలు తన ప్రాణాలు సైతం అర్పించారనిన్నారు. ఎస్సీ వర్గీకరణ జిల్లాకు కాకుండా రాష్ట్రానికి యూనిట్‌గా తీసుకోవాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ యునైటెడ్ అధ్యక్షుడు దేగ రవీంద్ర మాట్లాడుతూ లక్ష దప్పులు వేల గొంతులు కార్యక్రమానికి జిల్లాలో ప్రతి ఇంటి నుండి ఒకరు హాజరు కావాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతాంగి కృష్ణ, దేగ రవి, శ్రీనివాసులు, ఆనందరావు, జనార్దన్, ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫీజుపోరును విజయవంతం చేయండి



**అనంతసాగరం,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు నెల్లూరులో బుధవారం జరిగే ఫీజు పోరు కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని అనంతసాగరం మండల వైసిపి కన్వీనర్ బిజివే ముల పిచ్చిరెడ్డి సోమవారం తెలిపారు. బుధవారం ఉదయం 10గంటలకు నెల్లూరు విఆర్‌సి సెంటర్ నుంచి ర్యాలీగా కలెక్టర్ ఆఫీసుకి బయలు దేరుతా మన్నారు. మండలంలోని వైసిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు , ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

## ధ్యాన, ఆద్మాత్మి అంశాలపై అవగాహన



**బుచ్చి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం వాసవీ నగర్‌లోని సత్యాన్వేషణ ధ్యానయోగ ఆద్మాత్మిక క్షేత్రం నందు రథసప్తమి పురస్కరించుకొని సాయిత్య బోధకులు రమేష్ వారిచే ధ్యానం, ఆద్యా త్మిక అంశాలపై అవగాహన కార్యక్రమాని నిర్వ హిం చారు.జీవితం అంటే ఏమిటి, మనం ఏలాంటి జీవితా న్ని గడపా లన్న విషయాన్ని ఆయన క్షుణ్ణంగా వివరి ంచారు.ఈకార్యక్రమంలో సత్యాన్వేషణ గురువులు గుబ్బా లక్ష్మీ నారాయణ, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచి పెట్టారు.

## మనసున్న మంచి డాక్టర్ మంచిగంటి రామస్వామి జన్మదినవేడుకల్లో ప్రముఖులు



**కావలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్‌స్పెషాలిటి వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ మంచిగంటి రామస్వామి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఆర్యవై శ్యనేతలు, వివిధరంగాల్లోని ప్రముఖులు వైద్యశాలకు వెళ్లి డాక్టర్ రామస్వామిని దుశ్శాలువాలతో, పూలమా లలతో, బొకేలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆర్యవైశ్యమహాసభ రాష్ట్రనేత, వైసిపినేత ప్రముఖవస్త్రవ్యాపారి అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా డాక్టర్‌ను సత్కరించి మాట్లాడారు. వైద్యంలో ఎంతో పేరుప్రఖ్యాతులు సంపాదించారన్నారు. గుప్తదానాలు చేస్తూ సేవాతత్పరుడుగా అందరి మన్నలను పొందారన్నారు. ఎంతోమంది పేదలకు ఉచితవైద్యం అందిస్తున్న ఘనత డాక్టర్ రామస్వామికే దక్కిందన్నారు. కరోనాలో ఆయన చేసిన సేవలు నిరుపమానమన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో వైద్యసేవలందించాలని కోరారు. అమరావెంట బచ్చువెంకట మాధవరావు, టంగుటూరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు. ఆయనను సన్మానించినవారిలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, ఆర్యవైశ్య కావలి మండల అధ్యక్షులు తటవర్తి రమేష్, బంగారు వ్యాపారసంఘం అధ్యక్షుడు మొగళ్లపల్లి రాజ, కుదవసంఘం అధ్యక్షుడు కోట రమేష్, వైశ్యవ్యాపారనేతలు గాదంశెట్టి మారుతి, పబ్బిశెట్టి బాల, రమణ, ఒరుగంటి రామకృష్ణ, గాదంశెట్టి మధు, చక్రి, అన్నపూర్ణ శ్రీను, ఆర్ఎంపీలు, వైద్యులు, వైద్యశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## ఫలించిన టిడిపి వ్యూహం - నారాయణ వ్యూహం శ్రీధర్ రెడ్డి బలం విజయం సొంతం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మంత్రి నారాయణ సూచనలు రూరల్ ఎమ్మెల్యే కొట్టం రెడ్డి శ్రీధర్ రెడ్డి బలంతో నెల్లూరు నగర కార్పొరేషన్ చరిత్రలో తొలిసారి మైనార్టీ మహిళా కార్పొరేటర్‌కు డిప్యూటీ మేయర్ పదవి కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా ఎంపికైన సయ్యద్ తహసీన్ను అభినందించిన పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభినందించారు. మంత్రి నారాయణ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ధ్రువపత్రం అందుకున్న డిప్యూటీ మేయర్ తహసిన్ అందుకున్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మక అడుగులతో తెలుగుదేశం పార్టీ బలపరిచిన నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ అభ్యర్థి సయ్యద్ తహసీన్ ఘన విజయం సాధించారు. నెల్లూరు నగర కార్పొరేషన్ సమావేశ మందిరంలో జరిగిన ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది. మొత్తం 54 మంది కార్పొరేటర్‌గాను 41 మంది కార్పొరేటర్లు చేతులెత్తే ఎన్నికల ప్రక్రియ ద్వారా తహసీన్‌కు తమ మద్దతు ప్రకటించారు. ప్రిసైడింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ తహసీన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనట్టు ప్రకటించారు. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మంత్రి నారాయణ చేతుల మీదుగా తహసీనుకు ధ్రువపత్రాన్ని అందజేశారు ముస్లిం మైనార్టీ మహిళను డిప్యూటీ మేయర్గా ఎన్నుకోవడం అభినందనీయం. రానున్న నెల్లూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి గొప్ప విజయాన్ని అందించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు ప్రజా సమస్యల పరిష్కారానికి వారితో మమేకమవ్వాలి. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రస్తుత ప్రభుత్వం నుండి రిజర్వ్ బ్యాంక్ వసూలు చేస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన హామీలకు కట్టుబడి ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నాం 68 లక్షల మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందించడమే కాకుండా 3 నుండి 4 వేలకు పెంచాం ఇప్పటికే మహిళలకుఉచిత వంట గ్యాస్ సిలిండర్ ల అందించాం మే నెలలోగా తల్లికి వందనం, రైతు భరోసా అందిస్తాం రైతు భరోసాలో 10 వేలు రాష్ట్ర ప్రభుత్వం 10 వేలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది 2019లో కేంద్రం స్వచ్ఛభారత్, అమృత పథకాల నిధులను అందిస్తే అప్పటి వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. కేంద్రం 70 నిధులను అందిస్తే 30 రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉండగా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరు నుండి అభివృద్ధి చేశామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తీసుకొచ్చా, 90 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రభుత్వం మారడంతో పది శాతం పనులు ఆగిపోయాయి గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో డ్రెయిన్ లు, రోడ్లు, పార్కులు తదితర ఆధునీకరణ పనులు వేగవంతం చేస్తామన్నారు. నెల్లూరు నగరంలో 54 డివిజన్లో అందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో 54 కి54 స్థానాలు గెలిపించుకుందామన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరఫున డిప్యూటీ మేయర్ అభ్యర్థిని గెలిపించుకోవడం అభినందనీయమన్నారు. నారాయణ వంటి అనుభవం ఉన్న నాయకులతో రాష్ట్ర అభివృద్ధి పదంలో నడుస్తుంది. రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వస్తున్నాయి ఖజానా ఖాళీ అయినా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. నుడ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ సూచనలతో అందరి సహకారంతో విజయం సాధించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామన్నారు. రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగర కార్పొరేషన్ లో చరిత్ర సృష్టించాం. తొలిసారిగా నారాయణ సూచనలతో మైనార్టీ మహిళను డిప్యూటీ మేయర్ గా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 54 కి 54 సాధిస్తామన్నారు. కార్పొరేటర్లు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి ప్రజల్ని నమ్మిన వాళ్లు ఎప్పుడు మోసపోలేదు. డిప్యూటీ మేయర్ ఎపికలో సహకరించిన కార్పొరేటర్లకు ధన్యవాదాలు తెలిపారు. వైసీపీలో ఉన్న 12 మందిలో ఇద్దరు గైర్హాజరవడం, ఆ పార్టీ పరిస్థితి ఏందో అర్థమవుతుంది. డిపాజిట్లు కోల్పోయిన వైసిపి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

## నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా



**కోవూరు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలని ఎంఈవో-2 వై. చెంచు లక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాలలో సోమ వారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నం వండే సమ యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా శుచి, శుభ్రత తప్పక పాటించాలన్నారు. మెనూ విషయంలో నిర్లక్ష్యం చూపితే అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎన్‌సీడీసీడీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న ఎన్‌సీడీసీడీ సర్వేను పారదర్శకంగా నిర్వహించేలా సంబంధిత సర్వే చేస్తున్న బృందం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ అన్నారు. కోవూరు మండలం జమ్మిపాలెం గ్రామంలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే విషయంలో ఏ ప్రాంతంలో అయినా అనుమానిత రోగులు ఉంటే వెంటనే వారిని పరీక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరినీ ఈ సర్వేలో తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఇలియాజ్, తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన వికలాంగత్వ పరీక్షల సర్వే



**కోవూరు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం వికలాంగ పింఛన్లు పొందుతున్న 50 మందిని సోమవారం డాక్టర్ నిఖిలారెడ్డి పర్యవేక్షణలో నిశిత పరిశీలన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ వికలాంగ పింఛన్లు పొందుతున్న ప్రతి ఒక్కరినీ వారి దగ్గర ఉన్న నిర్ణీత దృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ప్రస్తుతం వారి వికలాంగత్వం ఎలా ఉంది అనే విషయాలను నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఈ వికలాంగ పింఛన్లు పొందుతున్న వారందరికీ ముందురోజే ఏ సమయంలో ఈ సామాజిక ఆరోగ్య కేంద్రానికి రావాలనే విషయాన్ని తెలియజేస్తున్నామని, వారు వారి దగ్గర ఉన్న నిర్ణీత దృవీకరణ పత్రాలతో ఆధార్ కార్డు తీసుకుని ఈ పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఈ వికలాంగ పరీక్షలకు హాజరైన వారికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యం లో బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, ఏసీలు సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరూ ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకు ంటే వారికి సామాజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలు అందిం చేందుకు ఉపయోగ పడు తు ందని అసిస్టెం ట్ లేబర్ ఆఫీసర్ పి. అనిల్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన సంఘమిత్ర కార్యాలయంలో ఏపీఎం సుబ్బరాజుతో ఈ శ్రమ్ పోర్టల్‌కు సంబంధించి ప్రత్యేకంగా చర్చించారు. 16 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు వారు ఈ పథకంలో చేరేందుకు అర్హులన్నారు. అసంఘటిత రంగంలో తప్పనిసరిగా పనిచేసే వారు ఇందులో నమోదు చేసుకోవాలన్నారు. ఇందులో చేరిన ప్రతి ఒక్కరికీ 12 అంకెల గల ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్డు ఉంటే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందులో నమోదు చేసుకునే ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద రోడ్డు ప్రమాదంలో మృతిచెందితే రూ. 2 లక్షల వరకు ప్రమాద బీమా పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని ఉపయోగించుకునేలా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన ఏపీఎంను కోరారు.

## పడుగుపాడులో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**కోవూరు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ విన్నకోట వారి వీధిలో సోమవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు జెట్టి మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఈ 7 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి పథకాలకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశా ంతిరెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రధా నంగా గ్రామాలకు అవసరమైన రోడ్డు నిర్మాణా నికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ మిషన్ వైస్ చైర్మన్ విన్నకోట రాధాకృష్ణ, ధాత్రి కన్‌స్ట్రక్షన్స్ అధినేత డి. శ్రీనివాసులు నాయుడు, షేక్. ఫిరోజ్, దస్తగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సమాధానం, తదితరులు ఉన్నారు.

## నేడు ఐదు గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం



**కోవూరు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కోవూరులోని 132 కేవీ థర్మల్ స్టేషన్ నందు ఆధునీకరణ పనులు జరుగుతున్న దృష్ట్యా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు థర్మల్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. మధుసూదన్‌రెడ్డి అన్నారు. కోవూరులోని కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కోవూరు పట్టణం, మండల పరిధిలోని గ్రామాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా లైటింగ్ సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ వినియోగదారులకు మాత్రం త్రీఫేస్ సరఫరా ఉదయం 4 నుంచి 8 వరకు .. మిగిలిన సరఫరా మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 6 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ వినియోగదారులు త్రీఫేస్ సరఫరాలో మారిన సమయాలను గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

## క్విజ్ పోటీలలో ప్రతిభచూపిన ఒవెల్ మినర్వా పాఠశాల విద్యార్థులు



**కావలిరూరల్, ఫిబ్రవరి02 ప్రభాతవార్త :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ) కావలి పట్టణశాఖ ఆ ధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో స్థానిక ఒవెల్ మినర్వాపాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకు న్నారు. 10వ తరగతి విద్యార్థి ఎం.దిన్ని నేహల్, 9వ తరగతి విద్యార్థి ఎం.వీరూ, 8వ తరగతి విద్యార్థిని జె.వర్షితలు ద్వితీయస్థానాన్ని సాధించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఐ.ఎం.ఎ బాధ్యులు డాక్టర్ మనోహర్‌బాబు, డాక్టర్ పద్మజలు నగదుబహుమతి అందచేసి మెమెంటోలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో సిఎండిఆర్ వేణు, డిజిఎం శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ ఇంటూరి శివయ్య, ఎజిఎం జయదేవ్, మ్యాథ్స్ అధ్యాపకులు సంతోష్ విద్యార్థులను అభినందించడం జరిగింది.

## విక్రమసింహపురి యూనివర్సిటి కావలినందు జాబ్‌మేళా

**కావలిరూరల్, ఫిబ్రవరి03 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సిడాప్ సంయుక్తంగా నేడు విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పి.జి సెంటర్‌నందు ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 2 గంటలవరకు జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని సోమవారం ఎపియస్‌యస్‌డిసి జిల్లాస్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యూం, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్‌కుమార్, విక్రమసి ంహపురి యూనివర్సిటి కావలి పి.జి సెంటర్ ప్రిన్సిపాల్ టి.వీరారెడ్డిలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ జాబ్‌మేళానందు ఎయిటెల్ పేమెంట్ బ్యాంక్, అమర్‌రాజ బ్యాటరి, క్రిస్ ఫైనాన్స్‌లిమిటెడ్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించెదరని తెలియచేశారు. నిరుద్యోగయువత అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న ఎస్‌ఎస్‌సి, ఇంటర్మీడియట్, డిగ్రీ (ఎనీ), ఐటిటి చదివిన నిరుద్యోగ యువత అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవచ్చునని తెలియచేశారు. ఈ బాబ్‌మేళాలో పాల్గొనే యువతీ, యువకులు ఆధార్‌కార్డ్ జెరాక్స్, బయోడేటా/రెస్యూమ్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. మరిన్ని వివరములకు 6301543185, 9988853335 సెల్‌నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## ఫీజు పోరును విజయవంతం చేయండి



**కందుకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు నెల్లూరు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థ కం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా నిర్వహించనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూ దన్‌యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఫీజు పోరుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను వైసీపీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

## వెంగయ్యగారిపాలెం అనధికార లేఅవుట్లో హద్దురాళ్లు తొలగింపు

### కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్



**కావలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు కావలి పురపాలకసంఘ పరిధిలోఉన్న వెంగ య్యగారిపాలెంలో సర్వేనెంబరు 1329, 1330, 1331, 1332, 1333 గల విస్తీర్ణంలో నాలుగు ఎకరాల్లో అనధికారలేఅవుట్లను గుర్తించడం జరిగిందని సోమవారం కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ లేఅవుట్ల పరిధిలోగల ప్లాట్లు, సరిహద్దురాళ్లను, రోడ్లను జెసిబిద్వారా తొలగించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఎటువంటి అనుమ తులు లేవన్నారు. నుడా అనుమతిపొందిన లేఅవుట్లో ఆక్రమణచేసిన కాలువలను తిరిగి పునరుద్ధ రిచా మన్నారు. ఈ లేఅవుట్లనందు ఎటువంటి అనుమతులు ఇవ్వబడలేదన్నారు. ప్రజలు అవగాహనతో ప్లాట్లు కొనుగోలుచేయాలన్నారు. అలాకానిపక్షంలో నష్టపోతారని హెచ్చరించారు. అన్ని అనుమతులున్న లేఅవుట్ల లోనే ప్లాట్లు కొనుగోలు చేయాలన్నారు. ఈ దాడుల్లో కమీషనర్‌తోపాటు టిపిఓ వివేక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్



**కొడవలూరు, (విడవలూరు), ఫిబ్రవరి 3, ప్రభా తవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల ప్రజా వేదిక వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్‌తో సమీక్ష జరిగినట్లు ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి సు రక్షిత తాగునీరు, దోమల నివారణకు చర్యలు, ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కా రం చేయాలని కలెక్టర్ సూచనలు అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సాయి ప్రసాద్, సూపరింటెంట్ రాంప్రసాద్, పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాలను వెంటనే ఇవ్వాలి




**కావలి, ఫిబ్రవరి03 ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాలను వెంటనే ఇవ్వాలని దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది యస్.మల్లి డిమాండ్‌చేశారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఆర్డీఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లద్వారా గతంలో సంవత్సరానికి కేంద్రబడ్జెట్‌నుంచి ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు వచ్చేయన్నారు. ఆ నిధులద్వారా ఎస్సీ, ఎస్టీలకు 150 ఆటోలు, 100 ట్రాక్టర్లు, చిన్నకార్లు, వ్యాపారం పెట్టుకునేందుకు రుణసౌకర్యం, మహిళలకు అంగళ్లు పెట్టుకునేందుకు రుణాలు ఇచ్చేవారన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాలను అమ్మకువందనం పథకంలో కలిపివేస్తున్నారని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 8వేల కోట్లు, ఎస్టీ కార్పొరేషన్ రుణాలు 3వేల 2వందల కోట్లు జమచేసుకుని అమ్మకు వందనం పథకంలో వేశారన్నారు. ఈ విధంగా చేయడం వలన దళిత,గిరిజన నోళ్లుకొడుతున్నారన్నారు. కార్పొరేషన్ రుణాలు ఇవ్వకపోవడం వలన గ్రామాల్లో తండల వ్యాపారస్తులు, ప్రైవేటు బ్యాంకులు దోచుకుంటున్నాయన్నారు. రుణం భారం కావడంతో ఇళ్లువదలి వెళ్లిపోతున్నారన్నారు. ఈ విధంగా ఆర్థికంగా దళిత, గిరిజనులు చితికిపోతున్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన ఉపకరణాలు, ఆటోలు, కార్లు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చలంచర్ల లక్ష్మయ్య, కత్తి వెంకటరత్నం, ఏ.బ్రహ్మయ్య, జరుగుమల్లి విజయరత్నం, చలంచర్ల వెంకయ్య, సత్యవతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చెయండి



**నెల్లూరు ఫిబ్రవరి 3, ప్రభాత వార్త – కలెక్టరేట్ :** నెల్లూరు జిల్లా రైతులు మద్దతు ధర కోల్పోయి ధాన్యాన్ని నష్టానికి తెగనమ్ముకుంటున్న అధికారులు రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి అర్థం పడుతుందని అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నెల్లూరు జిల్లా పౌర సరఫరాల సంస్థ అసిస్టెంట్ మేనేజర్ సురేంద్రకు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర 19750 రూపాయలు ఉండగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రైతాంగం 16 వేల రూపాయలకు ధాన్యాన్ని తెగనమ్ముకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో వ్యవసాయ కోతల సీజన్ ప్రారంభమైన ఇప్పటివరకు సంబంధిత అధికారులు రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారుల బాట పట్టారు . నెల్లూరు జిల్లాలో గత వారం నుండి వరి కోతల ప్రారంభమయ్యాయి. తమ పంటను బిపిటి 16 వేల రూపాయలకు కేఎన్ఎం 17వేల రూపాయలకు విక్రయించుకుంటున్నారు. కొంతమంది మిల్లర్లు తేమతో సంబంధం లేకుండా 18 వేల రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సీజన్లో వ్యవసాయ పెట్టుబడులు రైతులు అధికంగా పెట్టారు. దిగుబడి కూడా గతంలో కంటే తక్కువగా వస్తూ ఉంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే రైతులు వ్యవసాయం అంటే భయపడే పరిస్థితి ఉంది. మరో 10,15 రోజుల్లో జిల్లాలో ధాన్యం కోతలు ముమ్మరంగా జరుగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ నిర్లక్ష్యం వహించింది. కనీసం మిల్లర్ల రైతుల సమావేశం నిర్వహించి వాస్తవ సమస్యను అర్థం చేసుకోలేదు రైతు ప్రయోజనాలు కాపాడటం కోసం యుద్ధ ప్రాతిపదికన రైతు సేవ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతన్నలను ఆదుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీలిచంటి లక్ష్మీనారాయణ, ముని సురేష్, రాజేంద్ర, కృష్ణ, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు బావి పరిశీలన



**సైదాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురం పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దతాగునీరు బావిని ఎంపీ డీఓ పురుషోత్తం శివకుమార్, ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ మనోజ్ సోమవారం పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లా డుతూ ఈ బావిలో ఉన్న నీరు పాచి పట్టి అపరిశుభ్రంగా ఉందని స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలి ంచడం జరిగిందన్నారు. బావిలో ఉన్న పాచిని తొలగించి బ్లీచింగ్ చేయించి ప్రస్తుత నీరు వినియోగం స్థితిగ తులపై పరిశీలించామన్నరు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి శశి ఇంద్రాని, తదితరులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం



**సైదాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీ తారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్రమైన అన్యా యం జరిగిందని సీపీఐ ఎంఎల్ న్యూడె మోక్రసి జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య తెలిపారు. సోమవారం విలేకర్లతో మాటా డుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను అడియాశలు చేసిందని, యువజన హామీలు పక్కన పెట్టి రాష్ట్రానికి మొండిచెయ్యి చూపించిందని అన్నారు. సామాన్యులకు, రైతు కూలీలకు, కౌలు రైతులకు ప్రయోజనం లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణ నిధులు ప్రస్తావన లేదని ఆయన అన్నారు. దేశంలో నూటికి 70శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి కేవలం 2.51శాతం కేటాయించి చేతులు దులుపుకున్నారని ఆయన అన్నారు.

## కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్‌పై అవగాహన



**సైదాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏపీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎంఎస్ ఈసీ సభ్యులకు సీసీలకు, వీఓఏలకు కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ యొక్క నాయకత్వంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బైలాల యొక్క విశిష్టత, సీసీ, వీఓఏల యొక్క విధులు, బాధ్యతలపై, అలాగే పొదుపు సంఘాలు, గ్రామ సచివాలయం, పుస్తక నిర్వహణ, ఆన్‌లైన్ నందు పొందుపరిచే డేటా నమోదుపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అమలు చేయు పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాలు, ఈసీ సభ్యులు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

## శ్రీ.శ్రీ.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అష్ట బంధన మహా కుంభాభిషేకం



**వింజమూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అష్ట బంధన మహాకుం భాభిషేక మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ అన్నపురెడ్డి మోహ న్‌రెడ్డి, మాజీ చైర్మన్లు లెక్కల చిన్న కొండారెడ్డి, రూపినేని వెంకటేశ్వర్లు నాయుడు, అన్నపురెడ్డి మురళీధర్‌రెడ్డి, ఆలయ అర్చకులు మేళతాళాలతో బాణసంచాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా విఘ్నేశ్వరుడికి అభయాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ సన్నిధిలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ వేణుగోపాల రంగనాథస్వామి వార్ల యంత్ర స్థాపనము, వేణుగోపాల రంగన్నాథస్వామి వాళ్ళ విగ్రహ స్థాపనము గృహ మల్లేశ్వరస్వామి వారి పానపట్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యాగశాల సన్నిధిలో అగ్ని ప్రయణము కుంభారాధనము ఉత్తహోమములు మహాశాంతి హోమములో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలఫలకాన్ని ఆవిష్కరించారు. ఆలయం ప్రధాన అర్చకులు డాక్టర్ నారాయణ తనూజ్ విష్ణువర్ధన్ చార్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ఆశీర్వాదాలు అందించి, ఆలయ చైర్మన్ అన్నపురెడ్డి మురళీధర్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ప్రతిమను అందజేసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అన్నపురెడ్డి తిరుపాలురెడ్డి, బొల్లా సుబ్రహ్మణ్యం, గుమ్మ నరసింహారెడ్డి, యూత్ నాయకులు అన్నపురెడ్డి ధర్మారెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులురెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైలుకిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కావలి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :** కావలి రైల్వేస్టేషన్ పరిధిలో కెయం నెంబర్ 206/06-08 పోస్టలమధ్య దిగువలైన్‌లో అల్లూరు-బిట్రగుంట రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని 20-25 సంవత్సరాల వయసుగల యువకుడి మృతదేహాన్ని సోమవారం గుర్తించడం జరిగిందని కావలి రైల్వేపోలీసుస్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు వల్ల జారిపడడంకాని, మరి ఏ ఇతర కారణాలవల్లకాని చనిపోయిఉండవచ్చునని తెలిపారు. నల్లని ఫుల్‌హ్యాండ్ టీషర్ట్, బ్లూకలర్ జీన్స్‌షార్ట్, బ్లూకలర్ ఫుల్‌డ్రాయర్ మృతుడు ధరించి ఉన్నాడని తెలిపారు. ఎత్తు 5-6, చామనఛాయ కలిగి ఉన్నాడని, ఈ వ్యక్తి వివరాలు తెలిస్తే కావలి రైల్వేపోలీసుస్టేషన్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వం సిద్దంగా వుంటే పెత్తందార్లు అడ్డుకుంటున్నారు



**జలదంకి, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు అన్నివిధాల సాయం చేసేందుకు సిద్దంగా వుంటే గ్రామాలలో పెత్తందార్లు అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందకుండఅడ్డుకుంటు దారుణంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య,జిల్లా కార్యవర్గ సభ్యుడు బలిజేపల్లి వెంకటేశ్వర్లు,వ్యవసాయ కార్మికసంఘ జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గాబాబులు ఆరోపించారు. మండల పరిధిలోని చామదల గ్రామంలో ఎస్‌సి,ఎస్‌టిలు నివేశన స్థలాలు,పక్కాగృహాలకు నోచుకోక దుర్భర జీవనం గడుపుతు మంజూరుకై సచివాలయం చుట్టు కాళ్ళరిగేల తిరుగుతుంటే అధికారులు వారిగోడు పట్టించుకోక పెత్తందార్ల కనుసన్నల్లో నడుస్తు పేదల వినతులను గాలికొదిలేస్తున్నారని విమర్శించారు.వారి అర్జీలను ఆన్‌లైన్ ఎందుకు చేయడంలేదో మతలబేంటే అర్ధంకావడం లేదని ఆశ్చర్యం వక్తంచేశారు.స్వయంగ సిపిఐ పార్టీ ప్రతినిధులుగ మేము సచివాలయానికి వెళ్ళి ప్రశ్నిస్తే ఏవేవో పొంతనలేని సమాదాలనాలు చెబుతు కార్యాలయ అధికారులు నీళ్ళునములుతుండడం కనిపిస్తుందని అన్నారు. అంతే కాకుండ మహాత్మాగాంది జాతీయ ఉపాదిహామీ పనులు కల్పించడంలోకూడా వివక్షచూపిస్తున్నారని దీంతో పేదలు పనులులేక దిక్కులు చూస్తున్నారని ఇలా ఎందుకనోఎవరికి అంతుపట్టడంలేదని ప్రశ్నించారు.అందుకే గ్రామ పెత్తందార్ల ఆగడాలను ఎండగట్టి అర్హులైన పేదలకు అండగ వుండేందుకు తహసిల్‌దార్ కార్యాల యాలని వచ్చామని వారు తెలిపారు.వినతి పత్రాన్ని తహసిల్‌దార్ ప్రమీలకు అందజేశారు .న్యాయం చేయా లని విన్నవిం చారు.లేని పక్షంలో ఎలా వారికి న్యాయం జరిగేల చేయాలో మాకు బాగాతెలుసునని నేతలు కుండబద్ద లుకొట్టారు.అనంతరం ఎంపిడి కార్యాలయానికి వెళ్ళి ఎ.ఓ శ్రీదర్‌తో మాట్లాడారు.గ్రామంలో జరు గుతున్న తంతును వివరించారు.పనుల కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.దీంతో సూప ర్‌నెంట్ ఎన్ఆర్ ఇజిఎస్ ఎపిఒను పిలిపించి మాట్లాడారు.ఎందుకు సమస్య ఉత్పన్నమైందని ప్రశ్నిం చారు.గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేనందున సమస్యగ వుందని వెంటనే వారికి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటా మని ఎపిఒ ఆయనకు వివరించారు.ఈకార్యక్రమంలో గ్రామ పేదలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కొండబిట్రగుంట లో రథసప్తమి వేడుకలు

**బిట్రగుంట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం సూర్య జయంతి సందర్భంగా రథసప్తమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి ఆరవ రాధాకృష్ణ తెలిపారు. కావున భక్తులు హాజరై ఈ వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించాలని ఆయన కోరారు

## అల్లూరు శ్రీ పోలేరమ్మ హుండీ లెక్కింపు

**అల్లూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** అల్లూరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టగా 469840 రూపాయలు ఆదాయం చేకూరిందని కమిటీ సభ్యులు వెల్లడించారు

## లక్షల డప్పులు వేల గొంతుల గోడ పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతుల ప్రదర్శన గోడ పత్రికలను ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ తలపెట్టిన ఈ ప్రదర్శనకు మా మద్దతు ఎప్పుడు ఉంటుంది. తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ త్వరలో చేయడానికి సిద్దంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్‌మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, టీడీపీ నాయకులు మాలేపాటి చైతన్య, బెజవాడ గురవయ్య మాదిగ, గొల్లపల్లి మోహన్‌రావు మాదిగ, బూదాల ప్రేమ్‌దాస్ మాదిగ, గోచిపాతల ఆనంద్‌రావు మాదిగ, గోసాల సుధాకర్ మాదిగ, కొడవటికంటి రాజ్ కిరణ్, చెరుకూరి వెంకటేష్ మాదిగ, బొర్రా వెంగళరావు మాదిగ, మల్లెల తిరుమలేష్ మాదిగ, బి.లక్ష్మణ్, పి.తిరుపతి, బర్రె అర్జున్ మాదిగ, ఎన్.మహేష్, కే.సుధాకర్, రాజేష్, బి.నారాయణ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూములకు రక్షణ కల్పించండి: కొప్పాల రఘు



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త – కలెక్టరేట్ :** ఆత్మకూరులో దొంగ రిజిస్ట్రేషన్లతో విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరుగుతూన్నాయి అని నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం, తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్లను వివిధ సమస్యలపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు, జిల్లా విజిలెన్స్ అండ్ మాని టరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా కొప్పాల రఘు మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో దళితుల భూములకు రక్షణ లేదని ఎస్సీ మాదిగ కులానికి చెందిన ఆత్మకూరు సుబ్బయ్య భార్య వెంకటమ్మ నిరుపేద కుటుంబ సభ్యులకు తెలియకుండా సర్వే నెం. 1049, 0.35 సెంట్లు స్థలాన్ని గోవర్ధన్ అనే పేరుతో పిచ్చిపులుసు వెంకటేశ్వర్లు అనే అగ్రకులానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పేరుపై దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకొని వెంచర్ వేసి అమాయక కష్టమర్లకు అంటగట్టి కోట్ల రూపాయలు బురిడీ కొట్టిస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఆత్మకూరు వెంకటమ్మ, వరలక్ష్మి, సుబ్బలక్ష్మి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాతవార్తకు స్పందన



**విడవలూరు, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త:** మండలం అలగానిపాడు గ్రామంలో ప్రమాదకరంగా విద్యుత్ సమస్య (టెలిఫోన్, విద్యుత్ కూటమితో సరఫరా) అనే కథనం సోమవారం ప్రభాతవార్తలో ప్రచు రించగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు టెలిఫోన్ స్తంభానికి ఉన్న విద్యుత్ కరెంట్ తీగలను తొలగించారు. దీంతో ఎస్సీ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభాతవార్తను అభినందించారు.

## మన్మధరావుపేటలో నేత్రదానం



**విడవలూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** విడవలూరు పంచాయతీ మన్మధరావుపేట గ్రామానికి చెందిన చలంచర్ల కృష్ణయ్య (60) ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన నేత్రాలను మనసేవ సంస్థ వ్యవస్థాపకులు దేవళ్ళ శ్రీనివాసులు రెడ్డి సహకారంతో నెల్లూరు మోడల్ ఐ హాస్పిటల్‌కి కుటుంబ సభ్యులు దానం చేశారు. నేత్రాలను ఐ టెక్నీషియన్లు వేణు, వెంకటేశ్వర్లు స్వీకరించారు.

## ప్రజా వేదికకు అధికారులు డుమ్మా - టిడిపి నాయకులు పురంధర్ రెడ్డి



**విడవలూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల ప్రజావేదిక ప్రవేశపెడితే కొంతమంది అధికారులు డుమ్మా కొడుతు న్నా రని టిడిపి సీనియర్ నాయకులు పొన్నలూరు పురం ధర్ రెడ్డి తహసీల్దార్ కె.చంద్రశేఖర్‌కు వినతిపత్రం అం దజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు పదేపదే మండల స్థాయి అధికారులు తప్ప నిసరిగా ప్రజా విజ్ఞప్తుల రోజు తప్పనిసరిగా హాజరు కావా లని తెలియజేస్తున్న లెక్కచే యకుండా కొంతమంది అధి కారులు వ్యవహరి స్తున్నా రని తెలియజేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకో వాలన్నారు.

## ప్రజా విజ్ఞప్తులకు 6 అర్జీలు తహసీల్దార్



**విడవలూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** సోమవారం జరిగే ప్రజా సమస్యల ప్రజా వేదికలో మండల ప్రజలు తాసిల్దార్ కార్యాలయంకు చేరుకుని తహసీల్దార్ చంద్రశేఖర్‌కు సమస్యలను తెలియపరచి వినత లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్, ఆధార్ కార్డులు, అడంగల్, భూ సమస్యల పై 6 అర్జీలు రావడం జరిగింది వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సాయిచందు,మండల సర్వేయర్ మస్తాన్ భాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్, షేక్.అబ్దుల్ సలాం, సీనియర్ అసిస్టెంట్ సుదీర్, రీసర్వేడిటీ విజయ్ కుమార్, ఏ ఎస్ ఓ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణి తదితరులు పాల్గొన్నారు.

## 126 ఎకరాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి..!



**కావలి, ఫిబ్రవరి03 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలో కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ ప్రకటించిన విధంగా 126 ఎకరాల్లోని అక్రమలేఅవుట్లలో ఉన్న ప్రభుత్వ భూమిని, కాలువలను, చెరువులను, శ్మశానవాటికలను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని బిజెపినేతలు డిమాండ్ చేశారు. కావలి నమస్కార్ సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర సహకోశాధికారి, కందుకూరి గ్రూప్‌ఆఫ్‌ఛైర్మన్ కందుకూరి వెంకటసత్యనారాయణ, టెలికాం అడ్వైజరి కమిటీసభ్యుడు, మాజీ పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందంలు మాట్లాడారు. కావలి "కలయిక" కళ్యాణమండపంలో రియల్టర్లు నిర్వహించిన సమావేశం విస్తుపోవడంతోపాటు ఆశ్చర్యం కలిగించిందన్నారు. "తప్పుచేశాము, ఇక సరిదిద్దుకుంటాం"... అంటే ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు. 126 ఎకరాల్లో అధికారులు ఆశ్రితపక్షపాతాన్ని విడనాడి ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎవరి మొహమాటం అక్కరలేదన్నారు. కావలి సహజసంపదను దోపిడీచేస్తే అధికారులు ఎలా ఊరుకుంటారని వారు ప్రశ్నించారు. ఈ అక్రమలేఅవుట్లలో కొనుగోలుచేసిన బాధితులు ఎవరైనా నష్టపోతే బిజెపిని ఆశ్రయిస్తే అండగాఉంటూ న్యాయంచేస్తామని ఈ నేతలు కరాఖండీగా తేల్చిచెప్పారు. ఈ విషయంలో వెనుకంజవేసే ప్రసక్తేలేదన్నారు. అక్రమలేఅవుట్లను ప్రోత్సహించిన అధికారులను వెంటనే శిక్షించాలన్నారు. తప్పుచేసిన వ్యక్తులకు ఎప్పుడైనా శిక్షలు పడాల్సిందేనన్నారు. కావలి ఆర్డీఓను కలిసి బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా అయితే బిజెపి చూస్తూ ఊరుకోదని వారు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. వేరే సర్వేనెంబరువేసి ప్లాట్లు కొనుగోలుచేసి నష్టపోయిన బాధితులారా... బిజెపి అండగా ఉంటుందని మరచిపోవద్దన్నారు. ప్రభుత్వ స్థలాల్లో తెలియక కొనుగోలుచేసినవారికి కూడా బిజెపి అండగా ఉంటూ వారికి న్యాయం చేస్తుందన్నారు. స్వాధీనం చేసుకున్నవాటిలో యుద్ధప్రాతిపదికన ప్రభుత్వానికి సంబంధించిన బోర్డులు వేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అధికారులు బోర్డులు ఏర్పాటు చేయకపోవడంవల్ల అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

## సరస్వతి దేవికి ఘనంగా పూజలు



**ఉలవపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** శ్రీసాయి పాఠశాల ఉలవపాడు మాఘమాసం తొలి పండుగ వసంత పంచమి సందర్భంగా చదువుల తల్లి సరస్వతి దేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయి పాటశాల కరస్పాండెంట్ కేవీ శేషమ్మ మాట్లాడుతూ ఆ సరస్వతి దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానం అనే చీకటి తొలగిపోయి జ్ఞానం అనే వెలుగులు నింపాలని, విద్యార్థుల అందరికి ఆ సరస్వతి దేవి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.మౌనిక, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బుచ్చి నగరపాలక పంచాయితీ వైస్ చైర్మన్లుగా
## యరటపల్లి శివకుమార్‌రెడ్డి, పఠాన్ నస్రీన్



**బుచ్చి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పం చాయితీ వైస్ చైర్మన్ల ఎన్నిక బుచ్చి నగరపాలక పంచాయితీలో ఎన్నికల అధికారి శ్రీధర్ నేతృత్వంలో నిర్వహించారు. 15 ఓట్లతోయ రటపల్లి శికుమార్‌రెడ్డి,పఠాన్ నస్రీన్ వైస్‌చైర్మన్లుగా ఎన్నిక అయ్యారు. అయితే వీరు బిపాంలో పార్టీని పొందు పరచనందువల్ల వారిని ఎండిపెం డెంట్‌గా ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ ఎన్నిక ఎంతో ఉత్కఠంగా భరితంగా సాగింది. వైసిపి నుండి కందుకూరు యానాదిరెడ్డి, బిట్రగుంట ప్రమీలమ్మ పోటీ చేశారు. వారికి 6 ఓట్లు మాత్రమేవచ్చాయి. కౌన్సిలర్లతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికూడా హాజరై చెయ్యెత్తి యరటపల్లి,శివకుమార్‌రెడ్డి,పఠాన్ నస్రీన్‌కి మద్దతు తెలిపారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**సైదాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** మండలంలో ఉన్న ఎరువులను దుకాణాలను, సొసైటీ కార్యాలయాన్ని నెల్లూరు డీఏఓ ఆఫీసుకు సంబంధించి టెక్నికల్ ఆఫీసర్ సీహెచ్‌సు బ్బాయమ్మ సోమ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎరువుల దుకాణాల్లో ఉన్న పురుగుమందులను, ఎరువులను పరిశీ లించి వాటిఅమ్మకాలు,నిల్వలు, నాణ్యతను తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలని ఆమె అన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయ శాఖఅధికారిణి హైమావతి,వ్యవసాయస హాయకులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయ్యాలి

-విభజన హామీల అమలుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
-రాజధాని నిర్మాణానికి కేంద్రం గ్రాంట్లు సాధించాలి
-ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా ఏకమవ్వనున్న వామపక్షాలు
-సిపిఎం రాష్ట్ర మహాసభల్లో వక్తల డిమాండ్



**నెల్లూరు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలతోపాటూ సూపర్-6ను వెంటనే అమలు చేయ్యాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.ఉమామహే శ్వరరావు, డి.రమాదేవిలు పేర్కొన్నారు. నగరంలోని స్థానిక అనిల్‌గార్డెన్స్‌లో నిర్వహింస్తున్న ఆ పార్టీ 27వ రాష్ట్ర మహాసభల్లో మూడవరోజు సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.నగరంలో మూడురోజులపాటూ రాష్ట్ర మహాసభలు నిర్వహించయటం జరిగిందని, ఈ సభల్లో కేంద్ర, రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయాలను తెలియజేయటం జరుగుతుందన్నారు. విద్యుత్ చార్జీలను సర్దుబాటుచేసి స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలుపుదల చేయ్యాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి పేదరికాన్ని నిర్మూలించాలని కోరారు. అందరికి ఇల్లు ను త్వరతి గతిన పూర్తిచేయ్యా లన్నారు. విశాఖ స్టీలు ప్లాంట్‌ను కేంద్రమే నిర్వహించాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసు కోవాలన్నారు. నిత్యావసరాల ధరలు నియంత్రించి పేదలకు అందుబాటులో 19 నిత్యావసరాలను రేషన్ షాపులద్వారా పంపిణీ చేయ్యాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతంచేసి విద్యారంగాన్ని అబివృద్ధి చేయ్యాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, కౌలు రౌతుల గుర్తింపు, వారి రక్షణకై చర్యలు తీసుకోవాలన్నారు. పొదుపు సంఘాలకు సక్రమంగా రుణాలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. పోలంవరం ప్రాజెక్టును కేంద్రం పూర్తిచేయ్యాలని, నిర్వాసితులకు నష్ట పరిహారాన్ని కేంద్రమే అందించాలన్నారు.ప్రాధాన్యత క్రమంలో నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తిచేయ్యాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీని అమలు చేసి పటిష్ఠం చేయ్యాలన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం పూర్తిగా సహకరించి నిధులు మంజూరు చేయ్యాలన్నారు. స్థానిక సంస్థలకు నిదులు కేటాయించి బలోపేతం చేయ్యాలన్నారు. విభజన హామీలను అమలు చేయించు కున్నపుడే రాష్ట్రాబివృద్ధి సాధ్యమౌతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసగా వామపక్ష పార్టీలను ఏకం చేయనున్నామన్నారు.ఉద్యమాల సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేసి పౌరహక్కులను పరిరక్షించాలని కోరారు. పాత పెన్షన్ విధానాని మల్లీ అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను రూపుమాపేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి కటినంగా అమలు చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గసభ్యులు ఎం.మోహనరావు పాల్గొన్నారు.

**నగరంలో ఎర్రదండుభారీ ర్యాలీ:** లీగత మూడు రోజులుగా నగరంలోని స్థానిక అనిల్‌గార్డెన్స్‌లో నిర్వహించిన సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు సోమవారంతోముగిసాయి.ఈ సందర్భగా సోమవారం మధ్యాహ్నం, పార్టీ క్యాడర్‌తోపాటూ రాష్ట్రం నలుమూలలనుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో సింహపురి వీధులు కిక్కిరిసి పోయాయి. నగరంలోని స్థానిక ఆత్మకూరు బస్టాండు సెంటర్ నుండి బోసుబొమ్మ, పుచ్చలపల్లి సుందయ్య సెంటర్, గాంధీబోమ్మ సెంటర్‌ల మీదుగా వేలమంది ఎర్రదుస్తులు దరించి భారీ కవాతును చేపట్టారు. అనంతరం స్థానిక వీఆర్‌సి కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆ పార్టీ కేంద్ర పోలిట్ బ్యూరోసభ్యులు ఎంఏ బేబీ,బివిరా ఘవులు, లు మాట్లాడుతు ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను తాము వ్యతిరేఖమన్నారు. సామాన్య ప్రజలకు అండగా తమ పార్టీ పోరాటాలు సాగిస్తూనే ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో కూడా తమ ఉద్యమ పంధా మారదని స్పష్టం చేశారు. రాష్ట్ర మహాసభల విజయవంతానికి కృషిచేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నాయకులు ఎం.మోహనారవు, మస్తాన్‌బీ, నాగేశ్వరావు, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో నాడు -నేడు అన్నారు..
## చివరకు వెతలు మిగిల్చారు..

- నారా లోకేష్ బాబు సారధ్యంలో విద్యారంగంలో విశేష మార్పులు
- పొదలకూరులోని ఎస్‌ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పొదలకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** వైసీపీ పాలనలో నాడు -నేడు అన్నారు.. చివరకు వెతలు మిగిల్చారని సర్వేపల్లి ఎమ్మెల్యే శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం పొదలకూరులోని ఎస్‌ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్‌ను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9,10 తరగతుల విద్యార్థులకు నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులతో వీడియో పాఠాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 103 సెంటర్లు ఉండగా జిల్లాలో నాలుగు ఉన్నాయని అందులో రెండు పొదలకూరు మండలంలోనే బీసీ హాస్టల్ విద్యార్థినుల కోసం అన్ని వసతులతో కూడిన భవనాన్నిఅందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఏదో ఒక ఫండ్ మంజూరు చేయించే ప్రయత్నంలో ఉన్నామన్నారు. వైసీపీ పాలనలో నాడు అన్నారు.. నేడు అన్నారు..చివరకు స్కూళ్లు, హాస్టళ్లలో వసతులు లేకుండా చేశారు. వీలైనంత త్వరలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. విదేశాల్లో ఉన్నత చదువులు చదివిన నారా లోకేష్ బాబు విద్యా శాఖ మంత్రిగా అనేక మార్పులు తెస్తున్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎన్నికలలో కమలాకర్‌రెడ్డి,కళ్యాణ్‌రెడ్డి ,వంశీకృష్ణారెడ్డిల కృషి అద్భుతం : ఎమ్మెల్యే



**బుచ్చి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో వైస్ చైర్మన్ల ఎన్నికలో ఇంత అద్భుతం సాధించడం వెనుక నా సోదరులు కమలాకర్‌రెడ్డి,కళ్యాణ్‌రెడ్డి,వంశీకృష్ణారెడ్డిల కృషి అద్భుతమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం టిడిపి కార్యాలయంలో వైస్ చైర్మనుగా గెలిచిన యరటపల్లి శివకుమార్‌రెడ్డిని,పఠాన్ నస్రీన్‌ను ఆమె శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పార్టీకోసం కష్టపడే వారి కోసం పదవులు నడుచుకుంటు వస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన చూసి వైసిపి నాయకులు టిడిపిలో చేరుతున్నారని ఆమె తెలిపారు. చంద్రబాబునాయుడు,అభివృద్ధి సంక్షేమం రెండు సమపాళ్ళుగా చేసుకొని పరిపాలిస్తున్నారనిపేర్కున్నారు.ప్రజలలో అందు బాటులో ఉండి ప్రతి నాయకుడు ప్రజలకు సేవాచేయాలని ఆమె సూచించారు. పదవులు రాని వారెవ్వరు బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి,కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాకుఅన్ని విధాలా అండదండలు అందిస్తున్నారని ఆమె ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం నెల్లూరు రూరల్ టిడిపినాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతు కోవూరు నియోజకర్గంలో ఎక్కడ లేని అభివృద్ధి జరుగుతుందని ఆయన ప్రశంసించారు. ఈనియోజకర్గంలో కేవలం ప్రభుత్వం నిధులతోనే కాకుండా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తమ సొంత నిధులు వెచ్చిస్తు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన ప్రశంసించారు. కోవూరు నియోజకర్గం శాశ్వత ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అని ఆయన పేర్కున్నారు.ఈ కార్యక్రమంలో నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి. ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, బత్తల హరికృష్ణా, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్లు జూగుంట కళ్యాణ్, తాళ్ళ వైష్ణవి ,రాచూరు సత్యనారాయణ,కోటంరెడ్డి లలితారెడ్డి, శ్రీదేవి, అందె ప్రత్యూషా, పుట్టా లక్ష్మీ కాంతమ్మ, రహమత్, చీర్ల ప్రసాద్‌యాదవ్, నాగరాజు,వింజం రామానాయుడు బెల్లం మల్లారెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, ఉసురుపాటి ప్రసాద్,రేబాల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య,హరిరెడ్డి,పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంగమ్మని పరామర్శించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మంగమ్మని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న మంగమ్మ నివాసంలో ఆమెని పరామర్శించారు. ఈ పరామర్శలో నారాయణతో పాటు, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఉన్నారు. సోమవారం నగర పరిధిలోని తొమ్మిదో డివిజన్ కుసుమ హరిజనవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు సీహెచ్ మంగమ్మ ఇటీవల క్యాన్సర్ భారిన పడి అనారోగ్యానికి గురైంది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ టీడీపీ సీనియర్ నాయకురాలు మంగమ్మ అనారోగ్యానికి గురి కావడం బాధ కలిగించిందన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. మంగమ్మ కుటుంబ సభ్యులకు మంత్రి నారాయణ చెక్కు రూపంలో ఆర్థిక సాయం అందించారు. గత ఎన్నికల్లో తన గెలుపు కోసం మంగమ్మ ఎంతో కష్ట పడి పని చేశారని, ఈ సందర్భంగా మంత్రి నారాయణ గుర్తు చేసుకున్నారు. కష్ట పడి పని చేసిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని, మంగమ్మ వైద్యానికయ్యే ఖర్చు మొత్తాన్ని తానే భరిస్తానని నారాయణ హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కార కోసం ప్రజా వేదిక
## తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల ప్రజా వేదికలో అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన అర్జీలు రీ సర్వేలో భూ విస్తరణం తగ్గడం, అడంగల్, పలు సమస్యలపై రావడం జరిగింది వాటిని పూర్తిస్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమెతెలి పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సారంగపాణి, పలు శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు సన్మానం : జనసేన నాయకులు



**విడవలూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారికి ఇటీవల ఉత్తమ అవార్డు కలెక్టర్ చేతుల మీదగా పొందిన సందర్భంగా మండల జనసేన పార్టీ నాయకులు మద్దాల మల్లికార్జున్, మండల ప్రధాన కార్యదర్శి బర్రి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎల్లవేళల పనిచేస్తున్న ఎంపీడీవో ఇంకా మరెన్నో ఉన్నతిపదవులు పొందాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి గుర్రెపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మన్నవ ఆశ్రిత జన్మదినం సందర్భంగా
## అన్నాక్యాంటీన్‌లో అన్నదానం



**కావలిరూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** తెలుగు దేశంపార్టీ ఉపాధ్యక్షులు, టిడిపి సీనియర్‌నాయకులు మన్నవ రవిచంద్ర మనుమరాలు మన్నవ ఆశ్రితచౌదరి జన్మ దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని అన్న క్యాంటీ న్‌నందు సోమవారంఉదయం,మధ్యాహ్నం, రాత్రి దాదాపు వెయ్యిమందికి అన్నదానం నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా మన్నవ రవిచంద్ర మాట్లాడారు. తన మనుమరాలు ఆశ్రితచౌదరి అమెరికాలో ఉంటున్నాకూడా ఆమె ప్రతి పుట్టినరోజుకు ఏదోఒక సేవాకార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం అన్నక్యాంటీన్‌నందు అన్నదానం నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. అదేవిధంగా తన కుటుంబంలో ఏ కార్యక్రమం జరిగినా సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా జరుగుతుందని తెలియచేశారు.

# బ్యాడ్మింటన్ ఛాంపియన్‌కు అభినందనలు



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** పట్టణంలోని స్నేహ జూనియర్ కళాశాలకు చెందిన పి. శివనగ మనికృష్ణ బాల్బ్యా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా నిలిచాడు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ నెల 17 నుంచి 21 వరకు జరిగిన 69వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించాడు. గతంలో పలు పోటీల్లో బహుమతులు గెలుచుకున్నాడు.కళాశాల కరస్పాండెంట్‌పి.తిరుపతిరావు, ఫిజికల్‌డైరెక్టర్, టి.బ్రహ్మానందహారెడ్డి, ఖాదర్‌వలీ సత్కరించారు.

# ఉపాధిహామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభతవార్త, కలెక్టరేట్** ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ హాల్లో ఉపాధిహామీ, హౌసింగ్, పంచాయతీ రాజ్ సీసీ రోడ్ల గ్రౌండింగ్, ఎంఎస్‌ఎంఈ సర్వే, పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొద్కలైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని, ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి వున్నాయని,ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులపైచర్యలు తప్పవని హెచ్చరించారు. సిసి రోడ్లు, కెటిల్ షెడ్ల నిర్మాణ పనులను ముమ్మ రంగా చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, ఈ మేరకు హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దశలవారీగా నిర్మాణాల్లో వేగం పెంచి పూర్తి చేయా లన్నారు. పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సిసి రోడ్లను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రిజిస్ట్రేషన్, వెండర్ సెలక్షన్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్, సబ్సిడీ మెద్కలైన దశలను పక్కాగా అమలు చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఎం ఎస్ ఎం ఈ సర్వేను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్ర త్యేక శ్రద్ధపెట్టాలన్నారు.మ్యూటేషన్లు, పట్టా సబ్ డివిజన్లు, ఆన్‌క్లెన్ ఎఫ్‌క్లెన్ సర్వే మొదలెన రెవెన్యూ దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో ఉదయభాస్కర్ ,జడ్పీ సీఈవో విద్యారమ, హౌసింగ్, డ్వామా, డిఆర్‌డిఏ పిడి లు వేణుగోపాల్, గంగా భవాని, నాగరాజకుమారి, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు విజయన్, వెంకట రమణ, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, జిల్లా సర్వే అధికారి నాగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో కారుణ్య నియామకాలు



**నెల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త, కలెక్టరేట్** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తదితర శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కు సంబంధించిన వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చారు. సోమవారం కలెక్టరేట్ లోజిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కరరావు.. కలెక్టరేట్ పరిపాలన అధికారి తుమ్మ విజయకుమార్ లు వారికి నియామకాలతో పాటు పోస్టింగులు కూడా అందజేశారు. ఇందులో భాగంగా వి. గణేష్ కుమార్, కే. రవితేజ, వి .విష్ణువర్ధన్, జి. నవీన్ కుమార్, ఏ. పరంధామయ్యలను గ్రేడ్ 2 వీఆర్వోలుగా రెవిన్యూ శాఖలో ఎస్.కె ఖాజాపీర్ గ్రేడ్ 5 పంచాయతీ సెక్రటరీగా డిస్టిక్ పంచాయతీ ఆఫీస్‌లో పోస్టింగ్ కల్పిస్తూ నియామక పత్రాలు అందజేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అటల్ పెన్షన్ యోజన వల్ల
## కలుగుతున్న ప్రయోజనం ఏంటి..?



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న బడ్జెట్ సమా వేశా ల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి పాల్గొంటున్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా సోమవారం పలు అంశాలపై ఆయన లోక్‌సభలో ప్రశ్నలు వేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన అటల్ పెన్షన్ యోజన పథ కంలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకించి నెల్లూరు జిల్లాకు కలుగుతున్న ప్రయోజనాలపై ఆరా తీశారు. ప్రత్యేకించి అసంఘటిత రంగ కార్మికులలో కింద అవగాహన, నమోదును పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలియజేయాలని కోరారు. కింద ప్రయోజనాలను బదిలీ చేయడంలో ఎదురవుతున్న సవాళ్లపై ప్రశ్నిం చారు. అలాగే లబ్ధిదారులే లక్ష్యంగా పన్ను చెల్లింపుదారులను ఈ పథకం నుంచి తొలగించింది వాస్తవమేనా అని ఆరా తీశారు. కనీస గ్యారెంటీ పెన్షన్ మొత్తాన్ని పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందా అని అడిగారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూ ర్వకంగా సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పేదలు, అసంఘటిత రంగం లోని కార్మికుల కోసం సామాజిక భద్రతా వ్యవస్థను రూపొందించే లక్ష్యంతో 2015లో అటల్ పెన్షన్ యోజన పథకాన్ని ప్రారంభిం చిందన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారు ఏపివైచేరడానికి అర్హులు కాదని 2022 లో నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఏపివై పథకం కింద పెన్షన్ రూ. 1000నుంచి 5000 వరకు పింఛనుఅందుతుందన్నారు. అటల్‌పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పిఎంజేజేబివై ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పిఎంజేజేబివైతో పాటు ప్రత్యేకంగా పేదలు, వెనుకబడిన వారి కోసం సామాజిక భద్రతా వ్యవస్థను రూపొందించామన్నారు. డిసెంబర్ 2024 నాటికి దేశవ్యాప్తంగా ఏపివై కింద 7,25,77540 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్లోని ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలో 1,77490 మంది లబ్ధిదారులు ఉన్నారనిచెప్పారు. డిసెంబర్ 2024 నాటికి 43369.98 కోట్లు సేకరించినట్లువివరించారు.ఇకపథకంపై ప్రజలకుఅవగాహన కల్పిం చేందుకు వివిధ మాధ్యమాలను ఉపయోగిస్తున్నట్లు వివరించారు.దేశంలోని 13 భాషల్లో ప్రత్యేక బ్రోచర్‌ను అందిస్తున్నామన్నారు.వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏపివైకి ప్రచారం కల్పిస్తున్నట్లు వివరించారు.

# ఇంటర్ ప్రయోగపరీక్షలు పక్కాగా నిర్వహించాలి



**నెల్లూరు,ఫిబ్రవరి3 ప్రభాతవార్త-విద్య** ఈనెల 5 నుండి నిర్వహించనున్న ఇంటర్ వోకేషనల్ విద్యార్దుల తోలివిడత ప్రాక్టికల్స్‌ను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్‌ఐఓ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక ఆర్‌ఐఓ కార్యాలయంలో చీఫ్ సూపరింటెండెంట్లు, ఎగ్జామినర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐఓ మాట్లాడుతు మౌళిక వసతులు, ప్రాక్టికల్స్ సామాగ్రి వంటి అంశాలను నిశితంగా పరిశీలించాలన్నారు. బోర్డు ఆదేశాల ప్రకారం పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. 5నుండి 9వ తేదీ వరకు తోలి విడదలో 21 పరీక్షా కేంద్రా ల్లో 11 మంది, 10నుండి 14 వరకు జరిగే రెండవ విడతలో 4మంది, 15నుండి 19 వరకు జరిగే మూడవ విడలో6 కేంద్రాల్లో 1245మంది ప్రథమ సంవత్సరం, 1030 ద్వితీయ సంవత్సరం విద్యార్దులు హాజరు కానున్నారని తెలిపారు. అలాగే పబ్లిక్ పరీక్షలల్లో తోలి పరీక్షలు నైతిన విలువలు పరీక్షలు ముగిసాయని, 1వ తేదీన జరిగిన పరీక్షల్లో 27929మంది,3వతేదీన జరిగిన పరీక్షల్లో 27921మంది విద్యార్దులు హాజరు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో డిఈసి సభ్యులు దీన దయాల్, వేణుగోపాల్, కొండయ్య, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**చీఫ్ సూపరింటెండెంట్లకు అవగాహన సమావేశాలు:** ఈనెల 10 నుండి జరుగన్ను ఇంటర్ సైన్స్ ప్రయోగపరీక్షల్లో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లకు, ఎగ్జామినర్లకు ఈనెల 6,7 తేదీల్లో నగరంలోని స్థానిక డికె జూనియర్ కళాశాలలో అవగాహన సమావేశాలు నిర్వహించనున్నామని ఆర్‌ఐఓ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తేదీ ఉదయం 11 గంటలకు ఫిజిక్స్, బాటనీ లెక్చరర్స్‌కు, అలాగే 7వ తేదీ ఉదయం 11 గంటలకు కెమిస్ట్రీ, జువాలజీ లెక్చరర్లుకు అవగాహన సదస్సులను నిర్వహించనున్నామన్నారు. 7వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి చీఫ్ సూపరింటెండెంట్‌లకు, ఒకేషనల్ ఎగ్జామినర్లకు అవగాహన కార్యక్రమం జరుగుతుందని, జిల్లాలోని అన్నీ యాజమాన్యాల్లో పనిచేస్తున్న లెక్చరర్స్ అందరూ తప్పక ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ఆదేశించారు.

# కార్పొరేషన్ లోన్ల కోసం అర్హులైన లబ్ధిదారులు
## ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి: కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** మేనేజింగ్ డైరెక్టర్ బీ.సీ కార్పొరేషన్ విజయవాడ వారి నుండి 2024 2025 ఆర్థిక సంవత్సరమునకు గాను బీసీ, ఎకనామికల్లి వీకర్ సెక్షన్, కాపు ( కాపు, బలి జ, తెలగ, ఒంటరి కుల ములు ) కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకముల ద్వారా వాణిజ్య సముదాయాలు ఏర్పాటుకు, పశువులు కొనుగోలు పెంపకమునకు మెడికల్ షాపులు ఏర్పాటు నిర్వ హణ స్వయం ఉపాధిత ఆటో రిక్షా కొనుగోలు చేసి త ద్వారా స్వయం ఉపాధి పొం దేందుకుగాను లబ్ధిదారులంతా ఆన్లైన్లో నమోదు చేసు కోవాలని, స్థాని కవార్డు సచి వాలయ వెల్ఫేర్ కార్యదర్శుల సహకారం పొందాలని నగంపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు .ఓ.బి.బి.ఎం.ఎస్. పోర్టల్ ద్వారా 7వ తేదీ వరకు లబ్ధిదారులు దరఖాస్తులను అప్లోడ్ చేయాలని సూచించారు. ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 11 వరకు దర ఖాస్తుల పరిశీలన, 12 నుంచి 14వ తేదీ వరకు మండల స్థాయి అధికారులు బ్యాం కు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లభ్యదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. 17వ తేదీ నుంచి 20 వరకు బ్యాంకర్లు రూపొందించిన లబ్ధిదా రుల జాబితాను జిల్లా స్థాయి అధికారులు మంజూరు చేసి, 21 నుంచి 23వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ వారి అనుమతుల కొరకు జాబితాను నివేదించబడుతుందని కమి షనర్ తెలిపారు.లబ్ధిదారులు తమఆధార్, రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ,ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ఆన్లైన్లో నమోదుచేసుకోవాలని, లేదంటే సమీప సచివాలయంలోని వెల్ఫేర్ కార్యదర్శి ద్వారా సహాయం పొందగలరని కమిషనర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఆయాసామాజిక వర్గాల లబ్ధిదారులకు షెడ్యూల్ ప్రకటించిన పిదపలోన్ల మంజూరు ప్రక్రియను చేపటతామని కమిషనర్ తెలియచేసారు.

# ఈ ఎన్నిక అప్రజాస్వామికం... న్యాయపరంగా కోర్టుకెళ్తాం
## : ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నిక అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఈ ఎన్నిక జరిగిందన్నారు. రెండుసార్లు ఓటింగ్ నిర్వహించారన్నారు. గెలిచిన అభ్యర్థిని ఏ పార్టీ అని అడిగితే సమాధానం చెప్పలేని దుస్థితి నెలకొందన్నారు. గెలుపోటములు సహజమని, తాము ఎప్పుడూ ప్రజలతోనే వుంటామని, ఈ ఎన్నికపై పూర్తి ఆధారాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు.